తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
శుక్రవారం 5 ఆగస్టు 2022 | 8 పేజీలు

### సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



తన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం హైద్రాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయ ంలో సిఎం కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే సైదిరెడ్డికి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్నందున ఎమ్మెల్యే సైదిరెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిదే విజయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సంజయ్

మునుగోడు ఉప ఎన్నికల్లో గెలుపు బిజెపి పార్టీదేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. మూడో విడత ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా ముడో రోజు బీబీనగర్ మండలంలో కొనసాగింది. మండలంలోని గొల్లగూడెం, ముగ్దెంలపల్లి, చిన్న పలుగుతండా, పెద్ద పలుగు తండా, బట్టు గూడెం గ్రామాల వంకు కొనసాగింది. వర్షంలో సైతం బండి సంజయ్ యాత్ర కోనసాగింది. యాత్రలో భాగంగా ప్రజలు తమ సమస్యలను సంజయ్‌కు వివరించారు. ప్రజల సమస్యలను వింటూ వచ్చే ది బిజెపి ప్రభుత్వమేనని బరోసా కల్పిస్తూ బిజపి ప్రభుత్వం వచ్చాక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద పలుగుతండాలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వ హించారు. గిరిజనులు తమ సమస్యలను రచ్చబండలో వివరించారు. పాదయాత్ర సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ కేసిఆర్ పాలనపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కేసిఆర్ పథనం పతాక స్థాయికి చేరుకుంటుందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్దేశించేది కాబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక నీళ్లు, నిధులు, నియామకాల ఊసే ఎత్తని ముఖ్యమ ంత్రిని ప్రజలు గద్దె దింపాలని కోరారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరి ంచారన్నారు. శ్రీలంకలో పరిస్థితి ఎలా ఉందో తెలంగాణలోనూ అలాగే ఉందన్నారు. అక్కడ, ఇక్కడ కుటుంబ పార్టీయే కుటుంబ పెత్తనమే చలాయిస్తున్నారని ఆరోపి ంచారు. టిఆర్ఎస్‌ను గద్దె దించి బిజెపి ఆధ్వర్యంలో పేదల ప్రభుత్వ ఏర్పాటు దాకా విశ్రమించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాదయత్ర సహ ప్రముఖ జిట్టా బాలక్రిష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనో హర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమారెడ్డి, నాయకులు సుర్కంటి జంగారెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, చింతల లక్ష్మీ నారా యణ, సామల ప్రవీణ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర, మండల, గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఏనాడు ప్రజల సంక్షేమం పట్టదు

### కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్

నల్లగొండ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కోమటిరెడ్డి సోదరులు ఇద్దరూ తోడు దొంగలేనని ఏనాడు వారికి ప్రజల సంక్షేమము పట్టదని ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో 376మందికి రూ.1కోటి32లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.20వేల కోట్ల బొగ్గగనుల కాంట్రాక్ట్ కోసం మునుగోడు పప్రజల ఆత్మగౌరవాన్ని బిజెపి వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. ఏనాడు అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యల గురించి మట్లాడని రాజగోపాల్‌రెడ్డి జార్ఖండ్ రాష్ట్రంలో 20 సంవత్సరాల పాటు బొగ్గగనిని లీజుకు తీసుకుని బిజెపికి అమ్ముడుపోయిన నీచుడు రాజగోపాల్‌రెడ్డి అని అన్నారు. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నాడు రాజగోపాల్‌రెడ్డి అని విమర్శించారు.
నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని, రాజగోపాల్‌రెడ్డికి కర్రుకాల్చి వాత పెట్టేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా తక్కువేమి కారని నల్లగొండ నియోజకవర్గానికి 20ఏండ్లు ఎమ్మెల్యేగా పనిచేసి నియోజకవర్గాన్ని అదోగతిపాలు చేశారని,పట్టణంలో ఒక్క సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ప్రజలకు వరం లాటి ందని, నల్లగొండ పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కెసిఆర్ సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపిపి కరీంపాషా, ఆయా మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## హరితహారంలో జిల్లా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

నల్లగొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త:



హరితహారం కార్యక్రమంలో జిల్లా లక్ష్యం మేర కు మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియాల్ అన్నారు. గురువారం హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్, అటవీ, మునిస్సపల్, ఇరిగేషన్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ విడత హరితాహారంలో జిల్లా లక్ష్యం, సాధించిన శాతం వివరాలు సమీక్షించారు. నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలో 71లక్షల లక్ష్యంకు గాను 35లక్షలు పూర్తి చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కలను జియోట్యాగింగ్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, మునిస్పపల్ కమీషనర్ కెవి.రమణాచారి, ఇరిగేషన్ అధికారి ప్రభు కళ్యాణ్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా రాంచందర్‌నాయక్

- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన రాంచందర్‌నాయక్, ఎమ్మెల్యేలు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4:



రాంచందర్‌నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న సిఎం

తెలంగాణ రాష్ట్ర గిరిజన అర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాంచందర్ నాయక్‌ను నియమిస్తూ సీఎం కేసీఅర్ అదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2 సంవత్సరాల పాటు చైర్మన్‌గా కొనసాగనున్నారు. రాంచందర్‌నాయక్ నాగారునసాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలం సత్యం పాడుతండా స్వగ్రామం సెంట్రల్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని మెట్టమొదట 1987లో త్రిపురారం ఎంపీగా పోటీ చేసి గెలుపొందాడు. అనంతరం 2001లో త్రిపురారం నుండి జెడ్‌పీటీసీగా గెలుపొంది నాడు టీడీపీ జిల్లా ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అనంతరం 2009 సంవతసరంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందాడు. అటు తర్వాత 2014 ఎన్నికల ముందు నోముల నర్సింహాయ్య ప్రొత్బలంతో టీఅర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమతిలు నూతనంగా ఏర్పాటు చేసి నల్లగొండ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా రాంచందర్‌నాయక్‌ను నియమించింది. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఅర్‌ను టీఅర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీందర్‌కుమార్‌నాయక్, రైతు సబంధు రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వరీరెడ్డి, నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన అర్ధిక అభివృద్ది సంస్థ ద్వారా గిరిజనుల అర్ధికాభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 4:

హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు సెంకడ్ స్టెల్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని గురువారం జిల్లా విద్యాధికారి బిక్షపతి అకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అవలు చేయుటలో భాగంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్, పాంశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, అర్‌పీలు ప్రసాద్, మధుసూదన్, వెంకటేశ్వర్లు, లూసీమేరీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిసి రోడ్డు నిర్మాణాలు ప్రారంభం

బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త



గోకుల్ నగర్, గాయత్రి నగర్ లల్లో హెచ్ఎండిఏ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను గురువారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, పొట్ట అంజి , సామల వేణు, నెల్లుట్ల శ్రీశైలం, లింగేష్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, శ్రీశైలం తదితరులున్నారు.

# 11వ రోజుకు చేరిన విఆర్ఎల నిరవదిక దీక్షలు



విఆర్ఎల దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు..

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

విఆర్ఎలకు రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసిఆర్ ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విఆర్ఎల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్‌లో చేపట్టిన నిరవదిక దీక్షా శిబిరాన్ని గురువారం నాటికి 11వ రోజుకు చేరాయి. నిరవడిక దీక్షలకు బిజెపి నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కేసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని, వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు చేపట్టే ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామనగోని శంకర్, రిక్కల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, కాసుల వెంకటేశం, విఆర్ఏ సంఘం డివిజన్ అధ్యక్షులు కొమ్ము నరిసంహా, మండల గౌరవ అధ్యక్షులు మారుపాకల కరుణాకర్, అద్యక్షులు కానుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల భిక్షపతి, కార్యదర్శి సుక్క పారిజాత, కోశాధికారి అన్నెబోయిన మమత, డివిజన్ కోశాధికారి చింతల జ్యోతి, ప్రతినిధులు సుగ్రీవులు, జైహింద్, నర్సింహా, కోటయ్య, సాయన్న, బాలరాజు, అంజయ్య, రేణుక, రాధిక, రాజశేఖర్, కల్పన, శ్రీకాంత్ తదితరులున్నారు.

# సామూహిక శ్రీమంతాలు

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగాంగా 20 మంది మహిళలకు పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ ఆధ ్వర్యంలో గురువారం సామూహిక శ్రీమం తాలను నిర్వహించారు. ఈ సందర ్భంగా డా॥ప్రియాంక గర్భిణీలకు పలు సలహాలు, సూచనలు, తీసుకోవాల్సి న ఆహార నియమాలను వివరించారు. ఈ కార్య్ర కమంలో వైస్ ఎంపిపి బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఫౌండేషన్ నిర్వాహకులు పాలకుర్ల భాను, ప్రధానోపాధ్యా యులు కె.పుష్పలత, అంగర్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులున్నారు.

# ఆలయ ముఖద్వారం ప్రారంభం

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని పాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో తంగపల్లి రోడుడ్లఓ దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆర్చీని గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కోశాధికారి బొడిగె బాలక్రిష్ణగౌడ్, కౌని ్సలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, కామిశెట్టి శైలజ భాస్క ర్‌గుప్తా, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం, నాయకులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, బొబ్బిళ్ల మురళి, కానుగుల వెంకటయ్య, సిలివేరు శ్రీశైలం, నందగిరి సాయి తదితరులునా ్నరు.

# కాంగ్రెస్ పార్టీలకు కాసర్ల, మొగుదాల రాజీనామాలు

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ కుటంఉబ పాలనకు చరమగీతం పాడటానికి మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన రాజీనామాకు మద్దతుగా చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మొగుదాల రమేష్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్‌రెడ్డిలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ భవిష్యత్తులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తూ తన అగుడు జాడల్లో నడుస్తామన్నారు. ఇప్పటి వరకు తమకు సహకరించిన ప్రతి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్ల వేళలా అండగా ఉంటా : డిసిసి అధ్యక్షులు కుంభం

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సొంత ప్రయోజనాల కోసం తన రాజకీయ ఎదుగుదలకు కారణం అయిన కాంగ్రెస్ పార్టీని, తల్లిలాంటి సోనియా గాంధీని మోసం చేసి పార్టీని వీడారన్నారు. బిజెపి ప్రభుత్వం తప్పుడు, ఇడి కేసులు పెడ్తూ సోనియా గాంధీని విచారణ చేయడం నీచమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటుకుంటూ రాజగోపాలొడ్డికి గుణపాటం చెప్పాలన్నారు. చౌటుప్పల్ పట్టణ, మండలం, బ్లాక్, నారాయణపురం పట్టణ, మండల కమిటీలను రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో కొత్త కమిటీలను ప్రకటిస్తామన్నారు. ఈ నెల 5న చండూరులో జరిగే కాంగ్రెస్ సమావేశానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి శ్రవంతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె రవికుమార్, తిరుపతి రవీందర్, పున్న కైలాసం, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని గురువారం జిల్లా పరిశీలకులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ సందర్శించారు. పిల్లలందరిలో ఆశించిన ఫలితాలు సాధించడానికి ప్రణాళిక ఎంతగానో తోడ్పాడుతుందన్నారు. పిల్లల్లో ఆశించిన ఫలితాలు సాధించినప్పుడే ప్రభుత్వ పాఠశాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులపై ఆదరాభిమానాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ హన్మంతు, రిసోర్స్ పర్సన్లు వెంకటాచారి, శ్రీనివాస్, కోటేశ్వర్, యాదిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నట్లు ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్‌రెడ్డి అన్నారు. సర్వేల్ గ్రామంలోని 1వ వార్డుల్లో రూ. 10 లక్షలు, ఐదో వార్డులో ఎంపిటిసి నిధులు రూ.5 లక్షల తో చేపట్టిన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి కాలువల నిర్మా ణాలను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సర్పంచు కట్టెల భిక్షపతి, ఎంపిటిసి ఈసం యాదయ్య, నర్రి పావని నర్సింహా, ఇఎ సందీప్, ఉప సర్పంచు బాలగోని బక్కులు, వార్డు సభ్యులు పద్మ, బూస శ్రీనివాస్, యాదయ్య, ప్రతాప్, మల్లేశం, బుగ్గయ్య, దేవేందర్, నర్సిహా, నాగార్జున, జగన్‌రెడ్డి, యాదగిరిచారి, పెంటయ్య, చికిల మెట్ల వెంకటయ్య, శ్రీను, తదితరులున్నారు.

# సర్వేల్ ప్రవేశ ద్వారం నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

స్వర్గీయ మద్ది నారాయణరెడ్డి 44 ఎకరాల భూదాత, సర్వోదయ ఆశ్రమ నాయకులు జ్ఞాపకార్ధం సర్వేల్ గ్రామానికి ప్రవేశ ద్వారం నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల సహకారంతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, సర్పంచు కట్టెల భిక్షపతి, ఎంపిటిసి ఈసం యాదయ్య, నర్రి పావని నర్సింహా, ఇఎ సందీప్, ఉప సర్పంచు బాలగోని బక్కులు, వార్డు సభ్యులు పద్మ, బూస శ్రీనివాస్, యాదయ్య, ప్రతాప్, మల్లేశం, బుగ్గయ్య, దేవేందర్, నర్సిహా, నాగార్జున, జగన్‌రెడ్డి, యాదగిరిచారి, పెంటయ్య, చికిలమెట్ల వెంకటయ్య, తదితరులున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలు



మాడ్గులపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, యువ సభ్యుడు శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు వైఎల్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ లింగారెడ్డి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎల్ఆర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అడుగుజాడల్లో, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వింజం రవి, టిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, మాడ్గులపల్లి మండల టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బట్టు అర్జున్‌రెడ్డి,మోయిన్, రాజు పాల్గొన్నారు.

# జడ్పీచైర్మన్ బండా నరేందర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్



పరామర్శిస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేసుకుని పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చైర్మన్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గురువారం పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



వేములపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:

వేములపల్లి మండలం కామేపల్లి గ్రామపంచాయితీలో మండల ప్రజాపరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ రేవెల్లి రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఉపసర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానం

నకిరేకల్ ఆగస్టు 4 ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణములో 18 వ వార్డులో ఇండ్ల మధ్యలో కరెంటు వైర్ల మీదికి చెట్లు పెరిగి ప్రజలకు ప్రమాదకరంగా మారడంతో స్వయంగా టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి స్వయంగా శ్రమదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్,జూవాజి ప్రమోద్‌కుమార్,నర్సింగ్ మహేష్,వెంకటేష్, మధు,నాగరాజు, మైనారిటీ నాయకులు జావీద్, జూవాజి ప్రబుకుమార్,పందిరి సతీష్ పాల్గొన్నారు

# శ్రావణమాస పూజలు ప్రారంభం



ప్రత్యేక పూజలు చేస్తున్న చైర్మన్ భార్గవ్-నాగలక్ష్మి దంపతులు

మిర్యాలగూడ క్రైం, అగస్టు 4 ప్రభాతవార్త

శ్రావణమాస ప్రారంభాన్ని పురస్కరించుకొని ముత్యాలమ్మ తల్లి పూజలను గురువారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి దంపతులు ప్రారంభించారు. మిర్యాలగూడ పట్టణంలోని కలాలావాడి ముత్యాలమ్మగుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దంపతులకు అలయ కమిటి సభ్యులు స్వాగతం పలికి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటాడుతూ చీడ, పీడలు అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామదేవతలకు శ్రావణ భోనాలు సమర్పించుకోవడం సంప్రదాయన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరినట్లు పేరొన్నారు.

## ఆధార్ అనుసంధానం పారదర్శకంగా నిర్వహించాలి



మిర్యాలగూడ క్రైం, అగస్టు 4 ప్రభాతవార్త

ఓటర్‌కార్డుకు అధార్ అనుసంధానం చేయాలని తహశీల్దార్ అనిల్‌కుమార్ అదేశించారు. గురువారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ బూత్‌ల వారీగా ఉన్న ఓటర్‌లిస్టులో అధారం చేసుకొని అధార్‌నెంబర్ అనుసంధానం చేయాలని చూపించారు. ప్రతి ఓటర్ వద్దకు వెళ్లి అధార్ నెంబర్ సేకరించాలని కోరారు. నూతన ఓట్లు నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్‌లైన్ చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నమోదుకు అవకాశం కలిపించాలన్నారు. 17 సంవత్సరాలు నిండిన యువత నుండి ఓటు నమోదుకు దరఖాస్తు స్వీకరించాలని కోరారు. అధార్ అనుసంధానం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలెక్షన్ డిటి కల్పన, అర్ఐ జానిపాషా, ఫణి, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి సైదానాయక్

మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అలగడప ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భోజనం అందుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి సైదానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతం చేస్తామన్న ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని, పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు నిలయంగా మారాయని, సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్, ఫ్యాన్ల సౌకర్యం లేదని, విద్యా శాఖాధికారుల పర్యవేక్షణ లోపంతో పురుగుల అన్నం అందిస్తున్నారని వాపోయారు. తక్షణమే విద్యాశాఖాధికారులు అలగడప ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఎంఇఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌నాయక్, వంశీ, మని, ఉపేందర్, జావీద్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్‌లు వెంటనే ఇవ్వాలి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 4 ప్రభాతవార్త

ఓబిసి నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్‌ల జారీ విషయంలో తహశీల్దార్‌లు బిసి ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయవద్దని బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ అన్నారు. గురువారం స్థానికంగా అయన మాటాడుతూ డైరెక్టుగా రిక్రూట్ అయిన గ్రూఫ్-1. అపైస్థాయి ఉద్యోగులు మాత్రమే క్రిమిలేయర్ పరిధిలోకి వస్తారని నిబంధనలు చెబుతున్నాయని అన్నారు. వారు కూడా 8లక్షల అదాయ పరిమితి సాధారణ ఉద్యోగులు ఉపాధ్యాయులకు వర్తించ దన్నారు. ఈ కార్యక్రమంలో కోల సైదులుముదిరాజ్, గంగపుత్ర సైదులు, శ్రీనివాసాచారి, వెంకటేష్, శ్రీనివాస్, రాంబాబు, వెంకటేశ్వర్లు, పసుల కాశీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త

వీఅర్ఎల సమస్యలు పరిష్కరించాలని దళితశక్తి ప్రోగ్రాం ప్రతినిధులు రాజశేఖర్, ఎల్లయ్య, సైదులు మహారాజ్‌లు అన్నారు. గురువారం 11వ రోజు నిరసన దీక్షకు వారు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఅర్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వీఅర్ఎల దీక్షకు అంగన్‌వాడీ టీచర్లు మద్దతు తెలిపారు.

**త్రిపురారం:** తమ న్యాయమైన డిమాండ్ల కొరకు గత 11 రోజులుగా చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా గురువారం మండలకేంద్రంలోని అంబేదర్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి తమ నిరసన తెలియజేశారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం దళితశక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షులు పందిరి రవి మాట్లాడుతూ తకువ వేతనంతో గ్రామస్థాయిలో ముఖ్యమైన రెవిన్యూ విధులు నిర్వహిస్తున్న వీఅర్ఎల సమస్యల పరిష్కరం కొరకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఅర్ఎల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కామెల ఎలమంద, రమావత్ స్వామి, మొండికత్తి గురవ్వయ్య, నాగయ్య, చంద్రశేఖర్, నాగమణి, రామచంద్రు, పాపమ్మలతో పాటు బిఎస్‌పి నాయకులు జొన్నలగడ్డ రమేష్, నాగరాజు, శ్రీకాంత్, క్రాంతికుమార్, సోమశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సేవలు అభినందనీయం



దాత పుల్లయ్యను సన్మానిస్తున్న దృశ్యం

బొర్రాయిపాలెం(త్రిపురారం), అగస్టు 4 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సురేష్ అన్నారు. గురువారం మండలంలోని బొర్రాయిపాలెం ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన రాయనబోయిన పుల్లయ్యయాదవ్ రూ.70వేల విలువ గల రెండు జతల స్కూల్ యూనిఫాం, షూతో పాటు పాఠశాల పేరుతో తయారు చేసిన బెల్ట్‌లను స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత పుల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన ప్రభుత్వ పాఠశాలకు తనవంతుగా సహకారం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అయన తెలిపారు. ప్రభుత్వం పేద, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, మధ్యాభోజనం తదితర కార్యక్రమాలు చేపడుతున్నందున విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలన్నారు. అనంతరం గ్రామపెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యకమిటి సభ్యులు శాలువాతో అయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ ఎర్రబోయిన లింగయ్యయాదవ్, ఎస్ఎంసి చైర్మన్ శాంతిబాబు, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ కవిత, గిరిబాబు, ధనావత్ పద్మవెంకటేశ్వర్లు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఅర్ఏల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన డిఎస్‌పీ నాయకులు



నిరవధిక సమ్మె చేస్తున్న వీఅర్ఏలు, డీఎస్‌పీ నాయకులు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4ః

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వీఅర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు 11వ రోజు దళిత శక్తి ప్రోగ్రామ్ (డీఎస్‌పీ) నాయకులు గురువారం సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా డీఎస్‌పీ అనుముల మండల అధ్యక్షుడు రావులపాటి రవిశంకర్‌మహారాజ్ మాట్లాడుతూ వీరత్ఏలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన స్కేలు జీవోను విడుదల చేయాలని, అర్హత కలిగిన వీఅర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన వీఅర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవి, శేఖర్, గోవర్ధన్, గణేష్, సుభాష్, యాదగిరి, రజినిబాబు, అంజి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



పూజలు చేస్తున్న మహేందర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4ః

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో గురువారం నిర్వహించిన ముత్యాలమ్మ జాతర కార్యక్రమంలో టీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు యడవల్లి నీలిమమహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ముత్యాలమ్మ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు అయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవానిని వేడుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు, మర్రి మధు, నల్లబోతు కొండలు, నాదెండ్ల కొండల్, చాపల వెంకన్న, అనుముల అనిల్, రవి, వెంకన్న, శంకర్, మహేష్, నరేష్, నందు, అంజి, నర్సింహా, ముత్తయ్య, సురేస్, లక్ష్మణ్, రవి, కొండల్, సైదులు, బాలయ్య, శ్రీను గ్రామస్థులు పాల్గొన్నారు.

# హాలియాలో గిరిజన బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4ః

హాలియాలో గిరిజన బాలికల జూనియర్ కళాశాల, వసతి గృహం, గిరిజన బాలుర వసతి గృహాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో సూపరిఎంట్ ఎమ్‌డీ జాఫర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హాలియా పరిసర ప్రాంతాల నుంచి సుమారు 700 మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటూన్నరని వారికి వివిధ గ్రామాల నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో మధ్యలోనే చదువును అపేస్తున్నారని అరోపించారు. హాలియాలో గిరిజన బాలక కలాశాల, వసతి గృహం ఏర్పాటు చేసినట్లైతే ఉన్నత విద్యను అభ్యసిస్తారకని పేర్కొనడంతో ఎమ్‌డీ జాఫర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, కంబాలపల్లి అనంద్, రమావత్ నరేష్, జటావత్ రవినాయక్, జటావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4ః

ఈనెల 6వ తేదీ శనివారం అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అనుముల మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, కోఅప్షన్ మెంబర్లు తమ నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

# కళ్యాణ లక్ష్మి దేశానికి ఆదర్శం

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఆగస్టు 4, ప్రభాతవార్త



కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కారాౄలయంలో నకిరేకల్ మండలానికి చెందిన 65మంది కి కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో పుట్టిందని నిరు పేద ఆడపడుచులకు పెద్దన్నయ్యల అండగా ఉంటున్నారు. టీఆర్ఎస్ ప్రబుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది అని అన్నా రు.కళ్యాణ లక్ష్మి పథకంతో పెదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00116 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రబుత్వం పెద్ద పీట వేస్తుంది. అని అన్నారు రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రబుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కారక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, డ్విటిసి ధనలక్ష్మి నగేష్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పిఏ సి ఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, పాల్గొన్నారు.

## నాళ్ల రామకృష్ణకు డాక్టరేట్

**మేళ్ళచెరువు ఆగస్టు 04 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన మేళ్ళచెరువులోగల నాళ్ల రామకృష్ణ యూనివర్సిటి ఆఫ్ మైసూర్ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. డాక్టర్ హరీష్‌బాబు పర్యవేక్షణలో నూతన విమానాలు, విమానాశ్రయాలు తయారీ మూల్యాంకనం అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాను పొందారు. రామకృష్ణ మేళ్ళచెరువు శా ంతిస్కూల్‌లో 1వ తరగతినుంచి 10వ తరగతి వరకు శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించారు. తదుపరి ఇంటర్, బి,టెక్ మెకానికల్, ఎంబిఏ మంచి మార్కులతో పూర్తి చేసి బెంగుళూరు మెనా కంపెనీలో సాఫ్ట్‌వేర్ బిజినెస్ అనలిస్ట్‌గా పని చేస్తూ ప్రత్యేక శ్రద్ధతో, పట్టుదలతో పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను పుచ్చుకున్నారు. 1992 ఆగస్ట్‌లో మేళ్ళచెరువులో పెద శ్రీనివాసరావు సుబ్బలక్ష్మి పెద్ద కుమారుడిగా జన్మించి 30 సంవత్సరాల వయసులోనే, మరల ఆగస్ట్‌లోనే డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా తల్లిదండ్రులు, కు టుంబసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు, స్థానిక వేదపండితులు అభినందించి ఆశీర్వదించారు.

## అంబరాన్నంటిన ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన సంబరాలు

- విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**నేరేడుచర్లటౌన్ ఆగస్టు 04 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలు నేరేడుచర్ల టీఆ ర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్నంటాయి. స్థానిక టిఆర్ఎస్ పట్టణ కార్యాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు చల్లా శ్రీలతారెడ్డి తన సొంత ఖ ర్చులతో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అంది ంచి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రధాన కూడలి వద్ద 48 కిలోల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అడుగు జాడలలో నడుస్తూ విదేశాల లో ఉన్నత స్థాయిని, విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, నవశకానికి ది కూ్సచిగా, యూత్ ఐకాన్‌గా నిలిచారని కొనియాడారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్ళూరి లక్ష్మీనారాయణ ఆ ధ్వర్యంలో పెరుగు అన్నం పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అ ప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఇంజమూరి యశోద రాములు, కౌన్సిలర్లు ఎస్‌కె. బాషా, తాళ్లూరి సాయి, అలక సరిత సైదిరెడ్డి, వేమూరి నాగవెల్లి నారాయణ, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య, పట్టణ ప్రధాన క్యాదర్శి చిత్తలూరి పెద సైదులు, మాజీ సర్పంచులు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్, ఆదిరెడ్డి, రాజేష్, రూపాని ఉదయ్, కొమ్రాజు నరేష్, బుడిగ చంద్రయ్య, కొమ్రాజు వెంకట్, చిట్యాల శ్రీను, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్లరూరల్.......**



హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి జన్మదినం సందర్భంగా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామ ంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మం డల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లక్కుమళ్ల జ్యోతి భిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మాజీ జడ్‌పిటిసి అన్నెపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, సహకార సంఘ చైర్మన్‌లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శా ఖమూరి శ్రీ కాంత్, మాజీ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాధవరావు, జ్యోతిబాబు, నందిపాటి హిందుజ, నందిపాటి నాగవేణి, నందిపాటి గురవయ్య, కరణం అరవింద, వినో ద్‌కుమార్ , బుడిగె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల నాయకుడు సైదిరెడ్డి

**గరిడేపల్లి ఆగస్టు 04 ప్రభాతవార్త**



అట్టడుగు వర్గాల నాయకుడు, నిత్యశ్రామికుడు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అని హుజూర్‌నగర్ మార్కెట్ కమిటిచైర్మన్ కడియం వెంకటరెడ్డి, ఎంపిపి సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మ ండలకేంద్రంతోపాటు పలుగ్రామాలలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యశ్రామికుడు, అట్టడుగు వర్గాల నాయకుడు సైదిరెడ్డి అనా న్నరు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నిస్వార్థ నాయకుడని కొనియాడారు. మండలకేంద్రంతోపాటు కోదండ రామాపురం, కీతవారిగూడెం, పొనుగోడు, లక్ష్మీపురంతోపాటు పలు గ్రామాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కోదండరామాపురంలో పేదలకు బియ్యం పం పిణీ చేసి పంచాయితీ సిబ్బందికి నూతన యూనిఫాం అందించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, జోగు సరోజిని పిచ్చిరెడ్డి, కీతా జ్యోతి రామారావు, వెన్న రవీందర్‌రెడ్డి, కుసుమ వెంకటమ్మ శ్రీనివాసరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్లు వీరంరెడ్డి శంభిరెడ్డి, ఘంటా సుధాకర్‌రెడ్డి, ముప్పారపు రామయ్య, గుగులోతు కృష్ణానాయక్,వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల, ఎంపిటిసిలు మేకల స్రవంతి శోభన్‌బాబు, కడియం స్వప్న, నాయకులు మాశెట్టి శ్రీహరి, పార్ధసారధి, రాంసైదులు, కృష్ణ, రాజమధు, సై దులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌టౌన్**



హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ టిఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటడం, రక్తదానాలు, దేవాలయంలో పూజలు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మున్సి పల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అనునిత్యం కృ షి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకా ంక్షించారు. టిఆర్ఎస్ ప్రభుత ్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక ్కరికి చేరే విధంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్ పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి బె ల్లంకొండ అమర్, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, అట్లూరి మంజుల హరిబాబు, యరగాని గురవయ్య, గుండా ఫణికుమారి, గ ంగరాజు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, దొంతిరెడ్డిపద్మ, లీలావతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి

**తుంగతుర్తి, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూర్యాపేట డిఎస్పి నాగభూషణం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినిలు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే ఏ స్థాయికి అయినా ఎదగవచ్చని అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం జరిపించాలని అన్నారు. విద్యార్థినిలు మేజర్ అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు అధికారికంగా అమలుకు నోచుకుంటాయన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు 100కు డయల్ చేస్తే పోలీసుల ద్వారా సహాయక చర్యలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ హసీనా బేగం, సిఐ నాగార్జున గౌడ్, ఎస్ఐ డానియల్, ఏఎస్ఐ కాజా మొహీనుద్దీన్, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలు

**ఆత్మకూర్(యస్ ), ఆగస్టు 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నశింపేట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ములకలపల్లి రవి పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు అ మృతం అని, తల్లి ఇచ్చే మొదటి ముర్రు పాలె బిడ్డకు అసలైన బలం అని పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు పాలు పట్టాలని, 6 నెలలు తప్పనిసరిగా తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని అదే మాతృత్వ గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండాల జ్యోతి నాగరాజు, ఏఎన్‌యం సాలవాది నిర్మల, అంగన్వాడి టీచర్ సైదమ్మ, ఆశ వర్కర్ మణెమ్మ మరియు గర్భిణీ స్త్రీలు, బాలెంతలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన సీఐ

**పెన్ పహాడ్, ఆగస్ట్ 04, ప్రభాత వార్త:**

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సింగారెడ్డి పాలెం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్య నిలయాన్ని సూర్యాపేట రూరల్ సిఐ విట్టల్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వసతి గృహం పరిసర ప్రాంతాలను సందర్శించి పాఠశాలలో శుభ్రతను పాటించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు విద్యార్థినిలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బత్తిని శ్రీకాంత్ గౌడ్, ప్రిన్సిపాల్ మల్లయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బుల్లెట్ బండి రాయల్ ఎన్ ఫీల్డ్ షోరూం ప్రారంభం

**సూర్యాపేట, ఆగస్టు 04, ప్రభాతవార్త:**




సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటరమణ మోటార్స్ ఆధ్వర్యంలో రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ బండి షోరూంను గురువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అధునాతన రాయల్ ఎన్ ఫీల్డ్ షోరూంను శ్రీ వెంకటరమణ మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వాహనదారులు గర్వంగా భావించే రాయల్ ఎన్ ఫీల్డ్ కొనుగోలు చేయడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోనే షోరూం ను గుణుగంటి అభిమన్యు, ఆదిత్యల ఆధ్వర్యంలో షోరూం ప్రారంభం చేయడం వలన కస్టమర్లకు మెరుగైన సేవలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. ఈ ట్రాన్స్ పోర్ట్ డిప్యూటీ కమిషనర్ పాపారావు, ప్రముఖ వ్యాపారవేత్త సంకినేని క్రిష్ణారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, కౌన్సిలర్ లు కట్కూరి కార్తిక్ రెడ్డి, పల్స మల్సూర్, రంగరాజు రుక్మారావు, వల్దాసు ఉపేందర్, మీర్ అక్బర్, హబీద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన వీఆర్‌ఏలు

**ఆలేరు టౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని గత 11వ రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్‌ఏ మండల అధ్యక్షులు రసమల సంతోష్ అధ్యర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి గురువారం న వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు రిలే నిరాహార దీక్షలు చేస్తుండడంతో బీజేపీ పట్టణ మండల కమిటీ అధ్యర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ మాట్లాడుతూ, విఆర్‌లు రెవిన్యూ పరంగా గ్రామాల్లో వివిధ రకాలుగా సేవలు అందిస్తూ, రైతంగానికి చేదోడు వాదోడు వుంటున్నారని అన్నారు. ఇప్పటికి పాలకులు మారుతున్న, వీరిని పర్మినెంట్ ఉద్యోగులు గుర్తించడం లేదని అన్నారు. వెంటనే విఆర్‌ఎల్ సమస్యలు పరిష్కరించాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొమ్మేలా శ్రీనివాస్, మధు, బంగారయ్య, భాస్కర్, సురేష్, సంపత్, కార్తీక్, శ్రీనివాస్, లక్ష్మి, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర రావు, ఐలి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**ఆలేరు టౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో నగర పురపాలక 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన కమ్మంపల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ అధ్యర్యంలో మృతుల కుటుంబానికి బియ్యం పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాస్, వట్టిపల్లి సిద్దిరాజు, వినయ్, అంగడి ఆంజినేయులు, వస్పరి బాలు, వస్పరి శ్రీధర్, మల్లెల్ల శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డల పెండ్లికి సర్కారుసాయం

చైర్మన్ వస్పరి శంకరయ్య

**ఆలేరు టౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రబుత్వం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షపాతి వారి సంక్షేమానికి నిత్యం పాటుపడుతుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. అనంతరం స్థానిక చైర్మన్ కార్యాలయంలో లబ్ధిదారులకు గురువారం రోజున కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పెళ్లిళ్ల సమయంలో పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా అన్ని వర్గాల ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో ప్రబుత్వం చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కో ఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, మల్లేశం, ఎండీ జమాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**మోతె, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వీఆర్‌ఏల సంఘం పిలుపు మేరకు గురువారం మోతె వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో 11వ రోజు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన పేస్కేల్‌ను అమలు చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్, 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు మేలినాటి సుకేష్, ఉపాధ్యక్షుడు ఇసరం రాంబాబు, కార్యదర్శి ఈరి వెంకటేశ్వర్లు, జానీ మియా, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వసుమతి, మంజుల, పద్మ, రహీం పాష, ఉపేందర్, ముత్తయ్య, వెంకటనర్సు పాల్గొన్నారు.

## పార్లమెంటు ముట్టడికి బయలుదేరిన యువజన కాంగ్రెస్ నాయకులు

**దేవరకొండ, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పెరిగిన పెట్రోల్ ,డీజిల్ ధరలను తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఈ నెల 5వ తేదీన శుక్రవారం చలో ఢిల్లీ పేరుతో పార్లమెంటు ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం దేవరకొండ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడికి బయలుదేరారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, పాండు నాయక్, బాలకృష్ణ, రమేష్ , లక్ష్మణ్, సేవా నాయక్, చరణ్, సుబ్బు, శ్రీకాంత్, తిరుపతి, విజయ్, రాంజీ, లచ్చు, వెంకటేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పర్యటన

**సూర్యాపేట, ఆగస్టు 04, ప్రభాతవార్త:**



పట్టణ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వార్డుల పర్యటన కార్యక్రమం చేపట్టినట్టు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 43 వ వార్డు నెహ్రూ నగర్ లో ఇంటింటికి తిరిగి అక్కడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్ వార్డుకు విచ్చేసిన పటేల్ రమేష్ రెడ్డికి స్వాగతం పలికి వార్డు ప్రజల సమస్యలను రమేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వార్డు పర్యటనలో భాగంగా తమ ఇళ్ళ ముందుకు వచ్చిన రమేష్ రెడ్డితో ప్రజలు మాట్లాడుతూ, మాకు తీవ్ర మంచినీటి సమస్య ఉందని, కేవలం అరగంట మాత్రమే నీటిని ఇవ్వడం వల్ల అసలు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్రూం ఈ వాలేదని అన్నారు. మురుగు కాల్వలు వారానికి ఒకసారి మాత్రమే మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేస్తున్నారని, ఆలస్యం చేయడం వల్ల కాలువల్లో దోమలు చేరి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా పందుల పెంపకంతో జీవనం సాగిస్తున్న కొంతమంది మాట్లాడుతూ, తమకు జీవనాధారమైన పందులను నిర్వీర్యం చేయడం వలన మేము ఉపాధి కోల్పోయామని గతంలో మంత్రి జగదీశ్ రెడ్డి ఊరికి దూరంగా పందుల పెంపకానికి మూడు ఎకరాల భూమిని ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ విషయమై వార్డు ప్రజల సమస్యలు తెలుసుకున్న అనంతరం రమేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రెండవ రోజు వార్డు పర్యటనలో భాగంగా 43 వార్డులో సుమారు రెండు గంటల పాటు పర్యటించామని ఏ ఇంటికి వెళ్లిన మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని, మురుగు కాలువలు సరిగా తీయడం లేదని ఆరోపించినట్లు తెలిపారు. ఈ విషయపై మున్సిపల్ అధికారులు స్పందించి వార్డు ప్రజలకు సరిపడేలా ప్రతిరోజు సుమారు రెండు గంటల పాటు మంచినీటిని విడుదల చేయడం వల్ల ఇక్కడ నీటి సమస్య తీ రుతుందని ఇది వెంటనే చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. పందుల పె ంపకం లేక జీవనోపాధి కోల్పోయిన వారికి మంత్రి జగదీశ్ రెడ్డి ఇస్తానన్న మూడు ఎకరాల భూమిని ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వార్డులో కొత్త పెన్షన్లు రాక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చే పెన్షన్లు కూడా కొంతమందికి సరిగా అందడం లేదని ఈ విషయమై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరలో సూర్యాపేట మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమం చేపడతామని అట్టి కార్యక్రమంలో అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**తుంగతుర్తి, ఆగస్టు 04 ప్రభాతవార్త:**

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఆధునిక ప్రపంచంలో చాలామంది ఈ విషయాన్ని గ్రహించక తమ చిన్నారులకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అంగన్వాడీ టీచర్లు స్వరూప, వసంత, ఉమా అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. తల్లిపాలలో బలమైన పోషకాలు ఉంటాయని, రోగనిరోధక శక్తి ఉంటుందని అన్నారు. ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్లు రజిత, సుజాత తో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా ద్వారా రైల్వే అండర్పాస్ బాధితులకు ప్లాట్ నెంబర్లు అలాట్మెంట్

**ఆలేరు టౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీలో రైల్వే అండర్ పాస్ ద్వారా నివాసలను నష్టపోయిన బాధితులకు ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల పర్యవేక్షణలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యర్యంలో ప్లాట్ నెంబర్ గురువారం లక్కీడ్రా ద్వారా అలాట్మెంట్ చేశారు. అనంతరం ఇంచార్జ్ తహసీల్దార్ జయమ్మ తెలిపిన వివరాల ప్రకారం, అండర్‌పాస్ బాధితులకు ఆర్‌న్‌ఆర్ యాక్ట్ కింద 56 మంది బాధితులకు సర్వే 1088, 2ఎకరాల 10 గుంటల సంబంధించిన భూములలో సుమారుగా 5 స్లాబ్‌గా విభజించి 70,120,150,200 గజాల వారీగా లక్కీ ద్వారా ప్లాట్ నెంబర్లను అలాట్మెంట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుకంటి శ్రీకాంత్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, మోరిగాడి వెంకటేష్, తునికి దశరథ, ఎం ఏ ఎగ్బల్, గణగాని రాము, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

**పెన్ పహాడ్, ఆగస్ట్ 04, ప్రభాత వార్త:**

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ గొబ్బి నర్సయ్య, మండలాధ్యక్షుడు పఠాన్ జానీ పాషా అన్నారు గురువారం మండల కేంద్రంలో 11 వ రోజు వీఆర్‌ఏల నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు వీఆర్‌ఏలకు పే స్కేల్ వెంటనే అమలు చేయాలి అని 57 సంవత్సరాలు నిండిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 11 రోజులుగా వీఆర్‌ఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం హేయమైన చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏల ఉపాధ్యక్షులు మద్దెల మధుసూదన్, ప్రభాకర్, రాములు, వెంకటయ్య, పిచ్చమ్మ, రాణి, లక్ష్మి, మీసాల పద్మ నాగయ్య, రాంబాబు, రామకృష్ణ, పఠాన్ జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్రను విజయవంతం చేయాలి

**పెన్ పహాడ్, ఆగస్ట్ 04, ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీ బిసిల స్వా రాజ్యస్థాపన కై డాక్టర్ విశారదన్ మహారాజ్ జిల్లాలో చేపట్టనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా దళిత బహుజన ప్రోగ్రాం అధ్యక్షులు కిరణ్ కుమార్ మహారాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో భాగంగా ఎస్సీ ఎస్టీ బిసి పాదయాత్రలో డిసెంబర్లో జిల్లాకు చేరుకోనున్న దని తెలిపారు అంతకుముందు పాదయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిరవధికంగా సమ్మె చేస్తున్న వీఆర్‌ఏ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు సైదులు, పరమేష్,వెంకటకృష్ణ ప్రసాద్, దుర్గాప్రసాద్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టల పైర్లు నేలకు జీవం

**పెన్‌పహడ్, ఆగస్ట్ 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామంలో రైతుల యొక్క పచ్చిరొట్టల ఎరువుల అయినా జీలుగాను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించినట్లు కే.వి.కే- ఇంచార్జ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బి.లవకుమర్, కెవికె మృతిక శాస్త్రవేత్త కిరణ్ తెలిపారు. రైతులు మితిమీరిన రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూమి పంటల సాగుకు పనికి రాకుండా పోతోందని, పంటకు పెట్టినా దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో జీలుగ, జనుము పిల్లిపెసర పంటలను సాగుచేసి పచ్చిరొట్టగా మార్చుకుని పొలాన్ని సారవంతం చేసుకుని పంటలో అధిక దిగుబడులు సాధించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ధరావత్ పాండు, అంజి, బాలు, అఖిల్, గోపి, మరియు రావే వ్యవసాయ విద్యార్థులు ఎన్. శివ శంకర్, ఆర్. రితేష్ రామన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన వీఆర్‌ఏ జెఏసి నాయకులు

**సూర్యాపేట, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జేఏసీ సూర్యాపేట మండలం వీఆర్‌ఏ జెఏసి నాయకులు. అనంతరం వీఆర్‌ఏ ల జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అనుసరించి పరిపాలన సాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి నిండు శాసనసభలో వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యాప్తంగా సుమారు 23 వేయిల మంది వీఆర్‌ఏలు గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయటంలో ప్రభుత్వ అధికారులకు గ్రామాలలో జరిగే సమస్యలు తెలియజేస్తూ పాలకపక్షానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేది విఆర్‌ఏలు అనే గ్రహించి, తెలంగాణ ముఖ్యమంత్రి గారు వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలువీఆర్ ఏలకు పేస్కేలు అమలు చేయాలి, అర్హత గల వీఆర్‌ఏ లకు ప్రమోషన్లు కల్పించాలి, 55 సంవత్సరాల పైబడి న వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చారు. హామీలు ఇచ్చి 22 నెలలు అవుతున్న అమలు చేయలేదు కావున హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ స్టేట్ కో కన్వనర్ మహమ్మద్ రఫీ, వీఆర్‌ఏ స్టేట్ కోశాధికారి శ్రీనివాస్, వీఆర్‌ఏ జిల్లా కో చైర్మన్ మామిడి సైదులు, తండు నగేష్, వల్కి అజయ్, సంతోష్ రెడ్డి, ఆజార్, నజీర్, లింగయ్య, శ్రీను, రోశయ్య, రావుల నాగరాజు, మాధవి, రూపా దేవి, రాజ్యలక్ష్మి, సుగుణ, జానమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం అప్పగింత

**తుంగతుర్తి, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారి వెంట ఉన్న 3 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమిని గురువారం కోర్టు భవన నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఈ మేరకు భూమి చుట్టూ హద్దులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు జడ్జి సాయికుమార్, తహశీల్దార్ రాంప్రసాద్, సర్వేయర్ వెంకన్న, జోసెఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణ, హరిచరణ్, చంద్రమౌళితోపాటు కోర్టు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించడం సమంజసం కాదు

**భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ నుండి అన్ని రకాల లబ్దిపొంది కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సమంజసం కాదని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద పార్టీ ఆద్వర్యంలో రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ అనుభవం లేకున్నా వ్యాపారం చేసుకుంటూ డైరెక్ట్ ఎంపిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పొంది తర్వాత ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు తప్పుడు మాటాలు మాట్లాడడం చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఈ పరిస్థితిలో ఉప ఎన్నిక వస్తే డిపాజిట్ కూడా దక్కదన్నారు. ఈ కార యక్రమంలో పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, బెండె శ్రీకాంత్, జిట్ట మల్లారెడ్డి, నజీర్, నుచ్చు నా గయ్య, ఫిసియొద్దిన్, తాహెర్, ఎడమ ప్రవీణ్, ఎడ్ల శ్రీను, పి.మల్లేశం, తరుణ్, బొజ్జ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగుపోస్తున్న రాచకాల్వ

**భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాచకాల్వ ద్వారా భువనగిరి పెద్ద చెరువుకు నీరు వచ్చి చేరుతుందని మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు పేర్కొన్నారు. గురువారం భువనగిరి పెద్ద చెరువు వద్ద కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు వచ్చే కాల్వలో కంపచెట్లను, పొదలను, రాళ్లను జెసిపి సహాయంతో సంబందిత అధికారులను సమన్వయం చేసి నీటిని చెరువులోకి వచ్చే విధంగా చూశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ జంగయ్య, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీర పరిశ్రమకు దర్మబిక్షం పేరు పెట్టాలి

**భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :**

మండలంలోని నందనంలో ఏర్పటు చేసే నీరా పరిశ్రమ కేంద్రానికి బొమ్మగాని దర్మబిక్షం పేరు పెట్టాలని గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అద్యక్షులు చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు కల్లు ద్వారా వచ్చే నీరా పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని బొమ్మగాని దర్మబిక్షం దేశస్థాయిలో గీత సంఘాల నిర్మాణం చేసి విస్తరింపజేశారని, కల్లు నిషేదించాలని అనేక ప్రతిపాధనలకు వ్యతిరేకంగా దేశస్థాయిలోనే అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల నిర్మాణం బాధ్యులు బొలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, పబ్బు యాదయ్య, గాజుల యాదగిరి, గాదగాని మాణిక్యం, ఎర్ర రమేష్‌గౌడ్, బాలగాని సత్యనారాయణ, వెంకటేశ్, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణిలో నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టాలి

**భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :**

గొర్రెల,మేకల పంపిణి పథకాన్ని మార్పు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల, మేకల సంఘం అధ్యక్షులు దయ్యాల నర్సింహ పేర్కొన్నారు. గురువారం జిఎంపిఎస్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల పంపిణి పథకంలో ఇప్పటివరకు సగం మందికి మాత్రమే లబ్ది చేకూరిందని, మిగతా సగం మంది వేచిచూస్తున్నారన్నారు. పథకంలో అక్రమాలకు తావులేకుండా గొర్రెల కాపరుల అకౌంట్‌లోకి నగదు బదిలీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, తుమ్మేటి బాలకృష్ణ, మన్నెబోయిన రాజలింగం, దేవునూరి బాలయ్య, కడెం బీరప్ప, సిలివేరు మల్లేశ్, దయ్యాల మల్లేశ్, పి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అద్యక్షులుగా జిన్న కృష్ణ

**భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :**

నందనంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటి వేయగా నూతన అధ్యక్షులుగా జిన్న కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పిన్నం సుదాకర్, కార్యదర్శిగా జిన్న శ్రీశైలం, జహంగీర్, కోశాధికారిగా జిన్న సత్యనారాయణ, కోకన్వీనర్‌గా పిన్నం పాండులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త:

పెదలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేసారం గ్రామానికి చెందిన ఈదులకంటి పుష్పలత అనారోగ్యానికి గురికాగా ఎల్ఓసి చెక్కుకు దరఖాస్తు చేసుకుంది. మంజూరైన ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని లబ్దిదారులు సద్వినియగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి, జిల్లా నాయకులు గౌరారం నరేష్, కేసారం గ్రామ శాఖ అద్యక్షులు కమ్మగాని నర్సింహగౌడ్, ఈదులకంటి సాయికృష్ణగౌడ్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చాక ప్రైవేట్ స్కూళ్లను అణగదొక్కుతున్నారు

భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న ప్రయివేట్ పాఠశాలలను అనగదొక్కుతున్నారని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు కందాల పాపిరెడ్డి అన్నారు. భువనగిరి సమీపంలో ప్రజా సంగ్రామ యాత్రలో కొనసాగిస్తున్న బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పాఠశాలల బస్సుల ఇన్సురెన్స్‌లో రాయితీలు ఇవ్వాలని, పిఎఫ్ మినహాయింపును పొడిగించాలని, మనుగడలో ఉన్న పాఠశాలలకు ఫైర్ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి రఘుసురేష్‌కుమార్, మెరుగు మదు, పన్నాల జలందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను అగ్రగామిగా నిలిచే విధంగా సేవలు

భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

జిల్లాలో భువనగిరి మండలాన్ని పశు సంపద అగ్రగామిగా నిలిచే విధంగా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా సేవలు అందిస్తామని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిఎల్‌డిఏ ఛైర్మన్ మోతె పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా వారి ఆద్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరం, పాడిరైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా మేలు జాతి ఆడ దూడలు జన్మించే విధంగా సెక్స్‌డు వీర్య నాలికలను విడదీసి విర్యాన్ని ఎదకు వచ్చిన పశువుకు సరియైన సమయంలో కృత్రిమ గర్భాదరణ చేసి మేలు జాతి ఆడ దున్నను జన్మించే విదంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిహెచ్ఓ కృష్ణ, ఈఓ మల్లికార్జున్, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, సర్పంచ్ నోముల మహేందర్, ఎంపిటిసి రాసాల మల్లేశ్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ఈసి మెంబర్ మల్లారెడ్డి, పాల సంఘం ఛైర్మన్‌లు, మండల పశు వైద్యాదికారులు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల బదిలీ చేపట్టాలి

భువనగిరి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టాలని తపస్ జిల్లా అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి, కార్యదర్శి జైని వెంకటేశం పేర్కొన్నారు. గురువారం ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న బండి సంజయ్‌కు ట్రస్మా ఆద్వర్యంలో విద్యారంగ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అలాగే పదోన్నతులు గత ఎనిమిది సంవత్సరాల నుండి లేవని పండిట్, పీఈటిల అప్‌గ్రేషన్ పదోన్నతులు మాటే లేదన్నారు. 2018లో పదోన్నతులు నిర్వహించగా ఇంతవరకు లేదని తెలంగాణ ఉద్యమ సమయంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెపినా ఇంతవరకు దీనిపై ఏ కమిటి వేయలేదన్నారు. 2003 డిఎస్సి వారికి ఓపిఎస్ అమలు చేయలేదని అన్నారు. పరస్పర భదిలీలకు అవకాశం కల్పించే విధంగా జీఓ ఇచ్చినా దానిపై ఎలాంటి పురోగతిలేదన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు

మోటకొండూర్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బస్ రిజిస్టార్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో విఆర్ఏల నిరవదిక సమ్మె 10వ రోజులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం అధ్యక్షులు పప్పుల అనీల్‌కుమార్, విఆర్ఏలు మత్స్యగిరి, నరేందర్, మొగులయ్య, సుఖన్య, కవిత, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

మోటకొండూర్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

మండల పరిధిలోని వర్టూరు గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా నీరు వృదాగా పోతుంది. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గ్రామాలకు అందాల్సిన నీరు వృదాగా పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుంతలుగా మారిన రోడ్లు

### అవస్తలు పడుతున్న ప్రజలు

మోటకొండూర్, ఆగస్టు 04 ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు మండలంలోని తెర్యాల, వర్టూరు, మాటూరు, చందెపల్లి, చాడ బెజ్జంకిబాయి, ముత్తిరెడ్డిగూడెం, కాటెపల్లి, అమ్మనబోలు తదితర గ్రామాల్లో బారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. వివిద గ్రామాల ప్రజలు, ప్రయాణికులు అనేక అవస్తులు పడుతున్నారు. తెర్యాల గ్రామంలో పైప్‌లైన్ కోసం తీసిన గోతిని గత కొంతకాలంగా పూడ్చివేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామాల్లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అ ధికారులు పట్టించుకుని గ్రామాల్లో పర్యటించి రోడ్లను మెరుగు ప్రజల ఇబ్బందులు తీర్చాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## సాయి బృందావనంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పైళ్ళ

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త :



మండలంలోని దేశ్‌ముఖి గ్రామం సాయి బృందావనంలో నూతనంగా నిర్మించిన అష్టబుజ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖ ర్ సతీమణి పైళ్ళ వనిత దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి బృందావనం ఆద్యాత్మిక క్షే త్రంగా వెలుగొందుతుందని, మానసిక ప్రశాంతతకు సాయి బృందావనం నిలయమని అ న్నారు. ఈ సందర్భంగా పైళ్ళ శేఖర్‌రెడ్డి దంపతులను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంట నారాయణ స్వామిజి, గ్రామ సర్పంచ్ స్వప్న నరేష్, ఎంపిటిసి చిల్లర జంగయ్య త దితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ళపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

దేశ్‌ముఖి గ్రామ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని గ్రామ సర్పంచ్ స్వప్న నరేష్, ఎంపిటిసి చిల్లర జంగయ్య, టిఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం దేశ్‌ముఖి గ్రామంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాదిరిగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి రాజినామ చేయాలని గ్రామస్తులు అన్నట్లుగా నిరూపించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు రెండుసార్లు టెండర్లు చేయడం జరిగిందని కాంట్రాక్టర్లు నిర్లక్షం చేయడంతో బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని తెలిపారు. హెచ్ఎండిఏ కోటి 50 లక్షల నిధులతో రోడ్డు పనులు పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీశైలం, శంకర్, శివ, ముత్తయ్య, మోహన్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యునిఫాం అందజేత

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌ను గురువారం మున్సిపల్ ఛైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణి చేశారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న యునిఫాం పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాల గంగాదర్, నర్సింహరావు, అచ్చయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆస్పత్రి ప్రారంభం

భూదాన్‌ఫోచంపల్లి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలో డాక్టర్ అఖిల్‌గుప్త ఎంబిబిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ బాలాజి ఆస్పత్రిని మున్సిపల్ ఛైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూప, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, గుణిగంటి మల్లేశం, దోటి కుమార్, బోదాసు శ్రీనివాస్, బోదాసు రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త

నిరుపేదల అనారోగ్య సమస్యలకు ముఖ్యమంత్రి సహాయాన్ని, తోడ్పాటునందించి పేదల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు. గురువారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో సిఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చొరవతో సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందజేస్తున్నారని కొనియాడారు. ముందుగా గ్రామానికి చెందిన శెట్టి సైదమ్మకు రూ. 32 వేలు, చీకటి మంగమ్మకు రూ. 20 వేలు సిఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్. వెంకయ్య, టిఆర్ఎస్ నాయకులు ఎల్. శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని సర్పంచ్ కక్కిరేణి బొందయ్య పేర్కొన్నారు. మండలంలోని సుంకెనపల్లి, తాళ్ల వెల్లంల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో సమావేశమై తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. సుంకెనపల్లిలో జరిగిన కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు జయలక్ష్మి, ఎఎన్ఎం పార్వతి, ఉపాధ్యాయురాలు శాంతకుమారి, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, రజిత, ఆశా కార్యకర్తలు సుజాత, సంధ్య. తాళ్లవెల్లంలలో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దిని అడ్డుకుంటున్న దుష్టశక్తులు

మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త

గ్రామంలోని కొన్ని దుష్ట శక్తుల వలన గ్రామాభివృద్ధి పూర్తిగా నశించిందని, గ్రామంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా ప్రతి విషయంలో దుష్టబుద్ధి చూపించి అడ్డుకుంటున్నారని గ్రామ సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు, జిల్లా బిసి యువజన సంఘం అధ్యక్షుడు కొంపల్లి వీరబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక రాజకీయ నాయకుడు, గ్రామంలో దాతల సహాయంతో కొన్న పాఠశాల భూమి తనదేనని తనకు తెలియకుండా పాఠశాల భవనం కట్టారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేసి నష్టపరిహారం చెల్లించాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామంలోని చెరువు సంపదను 25 సంవత్సరాలుగా ఒక్కడే అనుభవిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనే స్వయంగా ఒప్పుకున్నారన్నారు. గతంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన బహిరంగ సభలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్‌కు అన్ని ఆధారాలు సమర్పించామని తెలిపారు. గ్రామంలోని బడి, చెరువు, లిఫ్టు నాదే అంటూ గ్రామస్తులను మభ్యపెడుతున్న అతని, ఆయన అనుచరులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా వారు డిమాండ్ చేశారు. గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్న వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, త్వరలో వీరిపై సంపూర్ణ నివేదికను హైకోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా అనేక ఆధారాలతో కూడిన పత్రాలను విలేకరుల సమావేశంలో బట్టబయలు చేశారు. ఈ సమావేశంలో గన్నా నరసింహరావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీను, పత్తిపాక లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతు శ్రీను, మండవ వెంకన్న, వీరభద్రం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరింది. విఆర్ఎలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం పే స్కేల్ అమలు చేయాలని, ప్రమోషన్లు కల్పించాలని, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, హెల్త్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అనంతగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, వాయిలసింగారం పల్లె దవాఖానా వైద్యాధికారి రాగ మౌనిక అన్నారు. గురువారం మండల పరిధిలోని వాయిలసింగారంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు విపరీతంగా కురుస్తున్నందున వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా త దితర వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, కార్యదర్శి మౌలానా, ఎఎన్ఎం కిరణకుమారి, కొల్లు సుబ్బారావు, ఆ శా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా జరిపేందుకు నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఆయా గ్రామాల గౌడన్నలు సిఎం కెసిఆర్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌లకు గౌడ సంఘాల జెఏసి అధికార ప్రతినిధి కెఎల్ఎన్ ప్రసాద్ గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న పాపన్న జయంతిని నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దళిత బహుజన విద్యార్థులు పాపన్నగౌడ్ చరిత్రను తెలుసుకుని వారి ఆశయాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై కూడా ఏర్పాటు చేసే విషయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చొరవ చూపాలని ఆయన కోరారు.

## కరోనా ప్రికాషనరీ డోస్ పంపిణీ

**నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండలంలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో గురువారం కరోనా ప్రికాషనరీ డోస్ పంపిణీ చేశారు. రెండవ డోస్ వ్యాక్సిన్ వేసుకుని ఆరు మాసాలు గడిచిన వారంతా ప్రికాషనరీ డోస్ వేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ శిబిరంలో 90 మందికి వ్యాక్సిన్ వేశారు. గ్రామాల్లో ప్రికాషనరీ డోస్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఎఎన్ఎం జ్యోతి, రామేశ్వరి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు కేంద్రాలలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 1వ తేదీన పరీక్షలు ప్రారంభమయ్యాయి. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురువారం ఫ్లయింగ్ సా ్క్వడ్ బృందం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు ఎ. వెంకటేశ్వర్లు, మన్నెం సోమయ్య, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లకార్డులతో వీఆర్ఏల నిరసన

**నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని విఆర్ఎలు చేస్తున్న సమ్మె గురువారం 11వ రోజుకు చేరింది. వివిధ పార్టీల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం విఆర్ఎలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**చిలుకూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌ఆలీ అనారోగ్యానికి గురి కావడంతో విషయాన్ని నాయకులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 60 వేలు మంజూరు చేయించారు. గురువారం సదరు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామపంచాయితీ కార్యాలయంలో పార్టీ నాయకులు భాదితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగం రవీంద్రకుమార్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోపిదేసి ముత్తయ్య, అచ్చయ్య, సత్యనారాయణ, వెంకటయ్య, సీతయ్య, శ్యాంసుందర్, పిచ్చయ్య, నాగుల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నీలి దండు కవాతును జయప్రదం చేయాలి

**మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త**

ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న కెవిపిఎస్ మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రారంభ సూచకంగా జరిగే నీలి దండు కవాతును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గల అంబేద ్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. భారత రాజ్యాంగం, దళితులకు కల్పించిన రిజర్వేషన్‌లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం రక్షణ కోసం కెవిపిఎస్ పోరాడుతుందన్నారు. కుల వివక్షత రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన, పోరాటాలు నిర్వహిస్తూ దళితులకు అండగా నిలబడుతుందన్నారు. ఆగస్టు 7వ తేదీన బ్లూ షర్టు ధరించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నీలి దండు కవాతు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కవాతుకు ముఖ్య అతిధులుగా కేరళ దేవదాయశాఖ మంత్రి కె. రాధాకృష్ణన్ హాజురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి తాళ్లపాక సురేష్, మండల నాయకులు రేఖ లింగయ్య, గోపాలకృష్ణ, వెంకన్న, నరేష్, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు

**మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త**

ముత్యాలమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత అయిన ముత్యాలమ్మకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గురువారం పూజించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసం కావడంతో గ్రామంలో ముత్యాలమ్మ వేడుకలను చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్బంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, వ్యవసాయానికి వాతావరణం అనుకూలించాలని పూజించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం....**

మండలంలోని రామానుజపురం, గురజాల, లింగోటం గ్రామాల్లో గురువారం శ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్బంగా అంగరంగ వైభవంగా బోనాలను ముస్తాబు చేసి గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున కదిలి ముందుగా గ్రామ దేవత బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు. అదే విధంగా అమ్మవారికి చీరె సారె అందజేసి అమ్మవారి దగ్గర నాటు కోళ్లు, పొట్టేళ్లను బలిచ్చి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

## 16వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

**కోదాడ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టుల పార్టీల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారం 16వ రోజుకు చేరాయి. ఈ సందర్బంగా మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాదిగ పల్లెల్లోకి వచ్చే బిజెపి నాయకులను అడ్డుకుంటామన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధన కోసం గత 28 ఏళ్లుగా నిరంతర పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఎన్నికలకు ముందు బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్ట చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చి ఎనిమిదేళ్లు అవుతున్నా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. వెంటనే వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ఏసోబు, కుక్కల కృష్ణ, పిడమర్తి చిన్న వెంకట్రావ్, చిన్నపంగు సుందర్‌రావు, కొండ సూర్యం, మామిడి తిరపయ్య, పల్లె వీరబాబు, బచ్చలకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి ప్రభుత్వం కొండంత అండ

**కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల వైద్యానికి ప్రభుత్వం కొండంత అండగా ఉంటూ భాదితులకు బాసటగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పోశం పూర్ణయ్య హైద్రాబాద్‌లో ప్రభుత్వ సహాయంతో ఇటీవల మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స పూర్తి చేసుకుని ఇంటికి చేరుకున్న సందర ్బంగా గ్రామంలో వారి నివాసానికి వెళ్లి భాదితుడిని పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కోటయ్య, జాబిశెట్టి చంద్రమౌళి, పొట్టా కిరణ్, కత్తి వెంకటేశ్వరరావు, కాసాని శ్రీను త దితరులు పాల్గొన్నారు.

## హామీని నెరవేర్చకపోతే బిజెపి నాయకులను అడ్డుకుంటాం

**పెద్దవూర, ఆగస్టు 4 ప్రభాతవార్త**

వర్గీకరణ హామీని నెరవేర్చకుండా మాదిగ పల్లెల్లోకి వచ్చే బిజెపి నాయకులను అడ్డ ుకుంటామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి ఆడెపు నాగార్జున మాదిగ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్సీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీల వ ర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్బంగా నాగార్జున మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధన కోసం గత 28 ఏళ్లుగా నిరంతర పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు నవీన్, మహేష్, రమేష్, అర్జున్, జూపల్లి శివరజక, చింతల హనుమాన్, వేముల వాసు, కట్టెబోయిన శివకుమార్, ఆడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపురంలో తల్లిపాల వారోత్సవాలు

**మునుగోడు, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-2లో గురువారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిటిసి భీమనపల్లి సైదులు హాజరై గర్బిణీలు, బాలింతలకు పలు సూచనలు అందజేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో సమావేశమై తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఆయా వెంకటమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నారబోయిన రవి

**మునుగోడు, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండలంలోని పలివెల గ్రామ ఎంపిటిసి సభ్యులు, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చెరుకు కృష్ణయ్య మనవడు(చెరుకు నరేష్ కుమారుడు) డోలారోహన కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ గురువారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, చొల్లేడు ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, దాడి శ్రీనివాస్‌రెడ్డి, పలివెల సర్పంచ్ గజ్జల బాలరాజుగౌడ్, అనగంటి కృష్ణ, చెరుకు మల్లయ్య, శిర్గమళ్ల కిషోర్, మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు, చెరుకు సైదులు, ఏలే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ గుత్తా వెంకటరెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం మాల్ నుండి మర్రిగూడ వైపుకు ట్రాక్టర్‌లో ఇనుము లోడ్‌తో వస్తూ ఎరుగండ్లపల్లి గ్రామ శివారులో అదుపు తప్పి బోల్తా కొట్టింది. స్థానికులు మర్రిగూడ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను మునుగోడు మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన ఎస్‌కె హుస్సేన్‌గా గుర్తించామన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న హుస్సేన్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జ్యోతిరావ్‌పూలే విగ్రహావిష్కరణకు భూమి పూజ

**మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సరంపేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహావిష్కరణకు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దళితుల, బడుగు బలహీన వర్గాల, మహిళాభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మాడుగుల దశరథ, నక్కల లక్ష్మయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్, నక్క వెంకటేష్, సంగంపు గిరినేత, రావుల యాదగిరిగౌడ్, నక్కా శ్రీశైలం, మెండే రమేష్, దామెర సత్తయ్య, జక్కల యాదగిరి, ఎడ్ల నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి

**మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మర్రిగూడ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే, బాబూ జగ్జీవన్‌రాంల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని బస్టాండ్, గ్రంథాలయం పక్కన విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని అందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దామెర సత్తయ్య, ఉపాధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, ముదిగొండ రమేష్, దామెర కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారుల క్షేత్ర పర్యటన

**కేతేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు గురువారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. పచ్చి రొట్టల పంటల సాగు - భూసారం బాగు కార్యక్రమంలో భాగంగా పచ్చి రొట్ట పంట అయిన జీలుగు పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయాధికారి పురుషోత్తం రైతులకు జీలుగును వరి నాటు ముందు నేలలో కలియదున్నడం వలన భూసారం పెరుగుతుందని, నత్రజని ఎరువుల వాడకం తగ్గించవచ్చని రైతులకు తెలియజేశారు. అదే విధంగా నత్రజని ఎరువులను ఒకేసారి అధిక మోతాదులో వేయకుండా వివిధ దఫాలుగా వేయడం వలన ఎరువులపై ఖర్చును తగ్గించుకోవడమే కాకుండా పోషకాల లభ్యత కూడా మెరుగు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్, రైతులు యోగి, వెంకటరెడ్డి, ఎఈవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుంటిపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

**చందంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

తల్లిపాల వారోత్స వాలు చందంపేట సెక్టార్‌లోని గుంటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖాతీజా ఏసిడిపిఓ హాజరై తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించడం జరిగింది. ప్రతి బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలి. ఆరు నెలల వరకు ఇతర ద్రవ పదార్ధాలను బిడ్డకు తాగించకూడదు అని వివరించారు. గ్రామ సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు రేణుకరెడ్డి, ఎన్.రాధాసత్యకూమారి, సూపర్‌వైజర్ అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణీలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక దినోత్సవం సందర్భంగా అవార్డుల కోసం దరఖాస్తులు సమర్పించాలి

**నల్లగొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

రాష్ట్ర పర్యాటక దినోత్స వం సందర్భంగా వివిధ విభాగాలలో అవార్డుల కోసం దరఖాస్తులు సమర్పించాలని జిల్లా టూరిజం అధికారి శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్స వం సెప్టెంబర్ 27న పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటకశాఖ వివిధ విభాగాల నుంచి అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎక్సలెన్స్ ఇన్ రైటింగ్ /పబ్లికేషన్, బెస్ట్ ఫిల్మ్ ఆన్ తెలంగాణ టూరిజం, హెరిటేజ్, ట్రావెల్ ఏజెంట్లు , టూర్ ఆపరేటర్లు, క్లాసిఫైడ్ హోటల్స్, బెస్ట్ వేసైడ్ అమునిటీస్, బెస్ట్ హరిత హోటల్స్, బెస్ట్ థీమ్ బెస్ట్ రిస్టార్స్, బెస్ట్ రెస్టారెంట్ స్, బెస్ట్ టూరిజం గైడ్, బెస్ట్ సివిక్ మేనేజ్‌మెంట్, బెస్ట్ రూరల్ టూరిజం ప్రాజెక్ట్, బెస్ట్ కన్వెన్షన్ సెంటర్ , బెస్ట్ హోంస్టే, బెస్ట్ టూరిజం ఇన్స్టిట్యూట్ విభాగాల్లో దరఖాస్తులు సమర్పించాలని, అర్హత గలిగిన వారు ఈనెల 30లోగా దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్.9440816065, 9440816068లలో సంప్రందించాలని తెలిపారు.

## సంపులో పడి మహిళ అనుమానాస్పద మృతి



సంపులో పడి మృతి చెందిన నవనీత

బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త

సంపులో పడి వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని తోట నవనీత(37) గురువారం ఉదయం ఇంట్లోని సంపులో పడి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి గుండెగళ్ల బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు శివకుమార్ ఉన్నారు.

## దొంగ ఓట్లు తొలగించినందుకు కక్షసాధింపు: మల్లేశ్వరి



మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరి

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

దొంగ ఓట్లు తొలగించానని కక్షకట్టి కౌన్సిలర్ జావిద్ మానసికంగా వేధిస్తున్నాడని 31వ వార్డు అంగన్‌వాడీ టీచర్ జూలకంటి మల్లేశ్వరి అరోపించారు. కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు అంగన్‌వాడీ టీచర్‌పై కేసు నమోదు చేయడం పట్ల గురువారం అంగన్‌వాడీ టీచర్లు అర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ 29వ వార్డు పరిధిలో ఉన్న తమ అంగన్‌వాడీ సెంటర్ ఇరుకుగా ఉందని, వేరే చోటికి మార్చేక్రమంలో కౌన్సిలర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేయించినట్లు పేర్కొన్నారు. పోలీసులు అధికారుల నివేదిక తీసుకోకుండా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేసు నమోదు చేశారని అరోపించారు. జావీద్‌తో తనకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని, కేసు విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాటీ టీచర్లు పార్వతి, నాగమణి, స్వరాజ్యం, యాదమ్మ, లలిత, కలమ్మ, సోమేశ్వరి, శేషుమని, చంద్రకళ, విజయ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

తమకు పేస్కేల్ వర్తింపజేయడంతో పాటు 55 సంవత్సరాలు నిండిన గ్రామ రెవెన్యూ సహాయకుల వారసులకు ఉద్యోగాలను కల్పించే జీఓలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. జేఏసి పిలుపు మేరకు నార్కట్‌పల్లి వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు బొల్లెద్దు లింగస్వామి మాట్లాడుతూ గత 11 రోజులుగా తాము సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జీఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టేటి అశోక్, బకరం దయాకర్, వద్దేపల్లి వెంకటరమణ, మక్క సంధ్య, తంతేనపల్లి సంతోష్, ఉబ్బని నర్సింహ్మా, మర్రి మల్లయ్య, భాషపాక నర్సింహ్మా, లక్ష్మీపతి, లతీఫ్, ఓర్సు రజిత తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంది: జూలకంటి




ఎనల్లగొండ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పట్టించుకోకుండా దేశంలో ఏకనాథ్ షిండేలను ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి బిజెపి అధికారంలోకి వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాలలో వరదలు వస్తుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఏలాంటి సహాయ సహకారాలు, నిధులను విడుదల చేయడం లేదన్నారు. రాష్ట్రంలో గోదావరి నదిపరివాహక ప్రాంతాలలో వచ్చిన వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏలాంటి ప్రకటన చేయలేదన్నారు. ఈ రకంగా నష్టంపోతుంటే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ఆకర్షించి తన వ్యక్తిగత స్వలాభం కోసం పార్టీ ఫిరాయించి ప్రజలపై మరోసారి ఎన్నికల భారాన్ని మోపనుందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15న అన్ని మండలాలు, పట్టణాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరారెడ్డి, ఐలయ్య, మల్లేష్, శ్రీశైలం, నాగార్జున, ప్రమీల, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, లక్ష్మినారాయణ, ప్రభావతి, ఆశం తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో భారీ నష్టం



పిడుగుపాటుకు ధగ్దమైన వాహనాలు

అనంతగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో పిడుగుపాటుకు రెండు ద్విచక్రవాహనాలు పాక్షికంగా దగ్దమవడంతో పాటు భారీ నష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన భీమనపల్లి వెంకటాద్రి ఇంటికి సమీపంలో పిడుగుపాటు సంభవించడంతో ఇళ్లు పాక్షికంగా ధ్వంసమైంది. ఇంట్లోని ధాన్యం కాలిపోవడంతో భారీ నష్టం సంభవించింది. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈవో సలీం షరీఫ్

నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త

స్థానికంగా గురువారం రెండవ విడత ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్వహించారు. ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చదవడం, రాయడంలో సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. కరోనా కారణంగా కొంత మేరకు విద్యార్థుల్లో పఠనా సామర్థ్యాలు తగ్గిన నేపథ్యంలో అభివృద్ధి చేయాలన్నారు. శిక్షణ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని 8వ తరగతి వరకు ప్రవేశపెట్టినందున సమర్థవంతంగా అమలుకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు గురుస్వామి, రామానాయక్, శేఖర్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

రూ.60 వేలు, ల్యాప్ టాప్ బాధితునికి అందజేత



బ్యాగ్‌ను అందజేస్తున్న దృశ్యం

దేవరకొండ, ఆగస్టు 04, ప్రభాతవార్త:

దేవరకొండ ఆర్టిసి డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. హైదరాబాద్ నుంచి దేవరకొండ వస్తున్న బస్సులో పీఏ పల్లి మండల కేంద్రానికి చెందిన ప్రయాణికుడు గోర్ల ఏడుకొండలు తన బ్యాగును బస్సులో మర్చిపోయాడు. కండక్టర్ హాఫీజ్, డ్రైవర్ ఇక్బాల్‌లు గమనించి బ్యాగును తీసుకొని దేవరకొండ డిపోలో అప్పగించారు. గురువారం అసిస్టెంట్ మేనేజర్ సైదులు విచారణ జరిపి ప్రయాణికుడు ఏడు కొండల్‌కు అప్పగించారు. బ్యాగులో ల్యాప్ టాప్, రూ.60 వేలు నగదు ఉన్నట్లు తెలిపారు. నిజాయితీ చాటుకున్న ఉద్యోగులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. విధుల పట్ల నిజాయితీ చాటుకున్న తమ ఉద్యోగులను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## మునుగోడులో బిజెపి విజయం సాధించడం ఖాయం

మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్

మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త



రానున్న ఉప ఎన్నికల్లో మునుగోడు గడ్డపై బిజెపి విజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అందేలా శ్రీరామ్‌యాదవ్‌లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కష్టపడి పనిచేయాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదవ్ చేపట్టినటువంటి మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొనాలని నిర్దేశించారు. బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరాంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, ఎరెడ్ల శ్రీనివాసరెడ్డి, పిట్టల శ్రీనివాస్, నర్రా పరమేష్, పరశురాం, చాపల వెంకన్న, పగిళ్ల లింగస్వామి, యాదయ్య, నాగేష్, రాజేందర్‌నాయక్, అంబాల రమేష్, చిలువేరు దేవేందర్, గ్యార రామలింగం తదితరులు పాల్గొన్నారు.